సేవాలాల్ జయంతి రోజు సెలవు ఇవ్వాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు

పరిగి, ఫిబ్రవరి 13 : రాష్ట్రంలోని లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీ రోజు సాధారణ సెలవుగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం పరిగి డిప్యూటీ తహసీల్దార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. లంబాడీలందరూ అంగరంగ వైభవంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకుంటారని వారు తెలిపారు. అందువల్ల ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సాధారణ సెలవు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీయూఎస్ మండల శాఖ అధ్యక్షుడు వి.రఘు, ప్రధాన కార్యదర్శి జె.హరిచందర్, నాయకులు నీల్‌సింగ్, రాములు, రమేశ్ లక్ష్మణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

20న సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక వేడుకలు

పెద్దేముల్, ఫిబ్రవరి 13 : మండల పరిధిలోని కందనెల్లి తండా సమీపంలో గల యాడీ బాపు గాడ్ దేవస్థానం ఆధ్వర్యంలో బంజారజాతి ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ 315వ అవతార మహోత్సవం, బంజరా ఆధ్యాత్మిక వేడుకలను 20వ తేదీన ఆధ్యాత్మిక కేంద్రం వ్యవస్థాపకులు శ్రీ రామావత్ సురేంద్ర నాయక్ , శాంతాబాయి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భోగ్ పూజ, బంజార ధర్మ గురువు, పీఠాధిపతి బాబుసింగ్ మహారాజ్ ఆధ్యాత్మిక ప్రసంగం , బంజార ధర్మ రక్షణ సందేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి బంజార యువకులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటర్నల్ మార్క్స్‌రికార్డుల పరిశీలన



పరిగి, ఫిబ్రవరి 13: పరిగి మండలం నస్కల్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ రికార్డులను గురువారం మండల విద్యాధికారి గోపాల్, ఇంటర్నల్ టీం సభ్యులు బి.కృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లు పరిశీలించారు. ఇంటర్నల్ మార్కులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట, ఫిబ్రవరి13: నవాబుపేట మండలం ప్రభు మహారాజు ఆధ్వర్యంలో జహీరాబాద్, కిష్టాపూర్‌లో జరిగిన సర్వతో ముఖయాగం, ఝరాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర ఆలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత కార్తీక్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నవాబుపేట మండల గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్‌రెడ్డి, సలహాదారు మందుల విజయ్ కుమార్, నాయకులు మాణిక్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శాంతికుమార్ ఉన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం

బషీరాబాద్, ఫిబ్రవరి 13 : నేరాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు మంగళవారం రూ. 50వేల నగదును ఎస్సై శంకర్‌కు అందించారు. ఈ సందర్భంగా అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ సీసీ కెమారాల ఏర్పాటుతో దొంగతనాలను నేరాలను కొంత వరకు నియంత్రించవచ్చాన్నారు. నేరాలు జరిగినప్పుడు దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు గుర్తించేందుకు సులభంగా ఉంటుందని తెలిపారు. మంతట్టి గ్రామంలో పర్యటించిన ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమారాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు నర్సింహులు, రియాజ్, సంతోష్, మంహేదర్‌రెడ్డి ఉన్నారు.

గురుకులాల్లో భోజన నిర్వాహణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

పూడూరు, ఫిబ్రవరి 13 : మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల, మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో కాంట్రాక్ట్ పద్ధతిన నెలకు రూ.9750ల వేతనంతో భోజనం వండేందుకు గాను మహిళల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ఇన్‌చార్జి ఎంఈవో సాయిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గురుకులాల్లో భోజనం తయారు చేసే (హెడ్‌కుక్) మహిళలు కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండాలని తెలిపారు. పూడూరు మండల కేంద్రంలోని బాలికల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో హెడ్ కుక్ పోస్టు ఒకటి ఉండగా, అసిస్టెంట్ కుక్‌ల పోస్టులు రెండు ఖాళీ ఉన్నాయని తెలిపారు. వికారాబాద్– మన్నెగూడ రోడ్డు ఎన్కెపల్లి మోడల్ స్కూల్‌లో బాలికల వసతి గృహంలో ఒక అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీ ఉందన్నారు. అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తు చేసే మహిళలు 7వ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. ఈ నెల 17వ తేదీన రెండు వసతి గృహాలకు సంబంధించి పూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఆసక్తి ఉన్న వారు సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఇన్‌చార్జి ఎంఈవో కోరారు.

మొక్కుబడిగా అఖిలపక్ష సమావేశాలు

కులకచర్ల, ఫిబ్రవరి 13 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశం నామమాత్రంగా జరిగినట్లు పలువురు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన పద్ధతుల గురించి మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులను పిలిపించి ఒక్కసారే సమావేశం నిర్వహించాల్సి ఉండగా అలా చేయకుండా సమావేశం నామమాత్రంగా నిర్వహించారన్నారు. సమావేశం అన్ని పార్టీలను ఒకదగ్గర కూర్చోబెట్టి నిర్వహించాల్సి ఉండగా కొంత మంది, కొంత మంది నాయకులను ఎంపీడీవో చాంబర్‌లో కూర్చోబెట్టుకోవడం సమావేశం నిర్వహించినట్లా, అవగాహన కల్పించినట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఎంపీడీవో చాంబర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎంపీడీవో రామకృష్ణ విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.

బంట్వారం/కోట్‌పల్లి: కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పై అయా రాజకీయా పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశం సంతకాలతో సరిపెట్టారు. ఉదయం 11.30 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఎవరూ సకాలంలో హాజరు కాలేదు. ఎంపీడీవో డ్వానియల్ వికారాబాద్ జడ్పీ కార్యాలయంలో ఏదో సమావేశం ఉందని 12 గంటలకు వచ్చారు. అయితే అప్పటికే 11 గంటలకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనిల్ కార్యాలయానికి రాగ, ఎంపీడీవో లేడని, సిబ్బంది రిజిస్టర్‌లో సంతకం చేయించారు. 11.40 గంటలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ నాయక్ రాగానే అదే విధంగా సంతకం చేసుకున్నారు. 12 గంటలు బీజేపీ అధ్యక్షుడు

కులకచర్ల ఎంపీడీవో కార్యాలయంలో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

శివకుమార్ రాగానే తిరిగి సంతకం చేసుకుని పంపారు. ఇలా సమయ పాలన పాటించకుండా ఇలాంటి సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఏవైన కొత్త విషయాలు తెలుస్తాయని వచ్చిన ఎలాంటి విషయాలు చెప్పకపోవడం అధికారుల పనితీరుపై బీజేపీ అధ్యక్షుడు విమర్శించారు. ఇక ముందు అధికారులు ఇలాంటివి చేయరాదని హితవు పలికారు. అలాగే బంట్వారం మండలంలో రాజకీయ పార్టీల నాయకులు ఎవరు అంతగా పట్టించుకోలేదు. కేవలం ఇద్దరు బీజేపీ, ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు మాత్రమే వచ్చారని, కాంగ్రెస్ నాయకులు ఎవరు రాలేదని ఎంపీడీవో రాములు తెలిపారు. దీంతో ఉన్న వివరాలతో అధికారులకు నివేదించామన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు కృతజ్ఞతలు..



మందకృష్ణను కలిసిన కులకచర్ల ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు

కులకచర్ల, ఫిబ్రవరి 13: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను కులకచర్ల మండల ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆయన నివాసం హైదరాబాద్‌లో కలిశారు. ఎస్సీలలో ఏబీసీడీ వర్గీకరణను సాధించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆనందం, బ్లాక్ బీ అధ్యక్షుడు, మండల దళిత సంఘాల అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్స్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, దేవ నోనిగూడ అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ తుప్పల్ల వెంకటేశ్, దళిత సంఘాల గౌరవ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు గడ్డం వెంకటయ్య, దళిత సం ఘాల కార్యదర్శి గుండుమళ్ల నర్సింహులు, దళిత సంఘాల నాయకులు ఎర్రం రాములు, పోలేపల్లి చంద్రయ్య, కృష్ణయ్య, మొగులయ్య, ఎల్లయ్య, దగ్గుల సురేశ్, సురేశ్, పవన్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళాదినోత్సవం

కులకచర్ల, ఫిబ్రవరి 13 : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గురువారం జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ఎస్‌వో దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర అనే అంశంమీద పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కరెంటు సరఫరా బంద్

పరిగి, ఫిబ్రవరి 13: 33కెవి విద్యుత్ కొత్త లైన్ పనుల వల్ల శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిగి మండలంలోని మాదారం, పేట మాదారం, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, నజీరాబాద్, న్యామత్‌నగర్, రంగాపూర్‌తాండ, పరిగి లోని సన్‌సిటీ కాలనీ, జయంతినగర్, కేఆర్ఆర్ కాలనీ, ఎన్ఆర్ఐ కాలనీ, మధురా నగర్‌కాలనీ, లక్ష్మీనగర్, ఆర్‌టీసీ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

నెంబర్‌ప్లేట్స్ లేకుంటే కఠిన చర్యలు..

తాండూరు, ఫిబ్రవరి13: నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి హెచ్చరించారు. గురువారం తాండూరు పట్టణంలో ఇందిరాచౌక్, పట్టణ పోలీస్‌సేషన్ సమీపంలో తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ రమేశ్‌లతో కలసి నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా నెంబర్ ప్లేట్స్ లేని, కావాలని తొలగించిన ద్విచక్ర వాహనాలతో పాటు మైనర్లు నడుపుతున్న 24 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరుచుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బండికి సంబంధించిన పేపర్లు, హెల్మెట్ కచ్చితంగా వినియోగించాలని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాన్ని నడిపినా, నిషేధిత ప్రాంతాల్లో వాహనాలను పార్క్ చేసినా, శబ్ద కాలుష్యాన్ని పెంపొందించే విధంగా సైలెన్సర్లను అమర్చినా ఉపేక్షించబోమని హెచ్చరించారు. వాహన తనిఖీ చేస్తున్న సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలన్నారు. నెంబర్ ప్లేట్స్ మార్చి వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తప్పవన్నారు. నెంబర్ ప్లేట్స్ మార్చి, లేని వాహనాలు నడుపుతూ పట్టబడిన వారికి ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలకు లోబడి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ధారూరు, ఫిబ్రవరి 13: ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 22మంది లబ్దిదారులకు రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసన సభ్యుడు గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు మండల నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాన్‌సింగ్, విజయభాస్కర్ రెడ్డి, అశోక్, రాములు, హరిచంద్, శ్రీనివాస్, రమేశ్, దేవేందర్, తదితరులు ఉన్నారు.

లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయండి

పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

వికారాబాద్, ఫిబ్రవరి 13 : ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసుకోవాలని మోమిన్‌పేట ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. గురువారం మోమిన్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామాలు ఉన్నాయని, ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య రాకుండా పంచాయతీ కార్యదర్శులు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నర్సరీల్లో మొక్కల నిర్వహణ క్రమం తప్పకుండా చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం తదితర పనులను ఎప్పటికప్పుడు చేపట్టి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సదానందం, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం

విద్యార్థులకు ఇంగ్లిష్ డిక్షనరీలు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

పెద్దేముల్, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో భారత గాన కోకిల సరోజినాయుడు జయంతిని పురస్కరించుకొని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఆంగ్ల ఉపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సరోజినినాయుడు కవయిత్రిగా స్వతంత్ర సమరయోధురాలిగా రాజకీయవేత్తగా, అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆంగ్ల భాషలో పట్టు సాదించ గలిగితే ప్రపంచంలో ఎక్కడైనా తమకు ఇష్టమైన రంగాలలో రాణించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, సంధ్యరాణి, శంకర్, రామలింగేశ్వర్ రావు, నజీర్ హైమద్, అనురాధ, రాధ, రవి కుమార్, యాదగిరి, మధుసూధన్, జయశ్రీ, అనిత, కవిత, ప్రతిభ, సవిత, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ

ధారూరు, ఫిబ్రవరి 13: మండల పరిధిలోని అనంతగిరి కొండ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు గురువారం హెచ్చరికలు జారీ చేశారు. అనంతగిరి గుట్ట అటవీ ప్రాంతంలో రెండు రోజులుగా చిరుత పులి సంచరిస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధారూరు మండల పరిధిలోని కొన్ని గ్రామాలు కెరెళ్లి, ఎబ్బనూరు, మున్నూరు సోమారం, బాచారం, కొండాపూర్ ఖుర్ద గ్రామాలు అనంతగిరి కొండకు అతి దగ్గర ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిరుత పులి ఒకే ప్రాంతంలో ఉండదని చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా వచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు ఎవరు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లకూడదని హెచ్చరించారు.

దోమ ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ

దోమ, ఫిబ్రవరి 13: దోమ మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సూపరింటెండెంట్ నరేందర్ స్థానంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నుంచి బదిలీపై వచ్చిన గ్యామా గురువారం దోమ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308_All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న తైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

KNOW ALL MEN BY THESE PRESENTS that, my client Trinesh Reddy Polepally, S/o. P.Santosh Reddy, R/o. H.No. 3-106, Raikal Village, Farooqnagar Mandal, Rangareddy District, has Lost Cheque No. 773354, 773355, 773356, 773357 of A/c No. 62449960005 SBI, Shadnagar. That my client has issued stop payment instructions to his Banker and also lodged Police complaint at PS Shadnagar. Hence, any member of general public finding the same may return them to my client named above personally or through the undersigned.
Hence this Notice.
Sd/- M/s A.M. RAO, Advocate
101, 102 & 114, Paras Chambers, Beside Telangana Tourism Bhavan, Himayath Nagar, Hyderabad-29,
Ph.No. 9246505771,
Email: inbox.amraolawyer@gmail.com

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) సిండికేట్ Syndicate
శంషాబాద్ శాఖ (13094) ప్లాట్ నెం.38/బి, బస్టాండ్ సమీపాన, రాళ్ల గూడ రోడ్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509218. టెలిఫోన్: 91-8413-222132.

అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత/గ్యారంటార్ నుండి **కెనరా బ్యాంక్**కు బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 19-03-2025న మ. 12.30 గం. నుండి మ. 01.30 గం. వరకు (అమ్మకం ముగిసేంత వరకు ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) వేలం ప్రదేశం: ఆన్‌లైన్

బయానా దాఖలుకు చివరి తేది: 19-03-2025న మ. 11.00 గం. వరకు

రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ జుపిటర్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహించువారు శ్రీ రామ కిషన్ ప్రసాద్ APISC, కొత్తూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509228. 2) శ్రీ రామ కిషన్ ప్రసాద్ తండ్రి రామ ఉపేంద్రం, సర్వే నెం.126/2/ఇఇ2, తీగాపూర్ గ్రామం, కొత్తూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509228. 3) శ్రీ రామ కిషన్ ప్రసాద్ తండ్రి రామ ఉపేంద్రం, ఫ్లాట్ నెం.803, బ్లాక్-2, మై హోమ్ విహంగ, ఫైనాన్షియల్ జిల్లా, విప్రో జంక్షన్, క్యూ సిటీ రోడ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. 4) శ్రీ రామ కిషన్ ప్రసాద్ తండ్రి రామ ఉపేంద్రం, 302, ఎ-బ్లాక్, 4వ అంతస్తు, మన ఎలైట్, పంచవటి లేఅవుట్, మణికొండ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500082. 5) శ్రీమతి రామ దుర్గ భవాని భర్త శ్రీ రామ కిషన్ ప్రసాద్, ఫ్లాట్ నెం.803, బ్లాక్-2, మై హోమ్ విహంగ, ఫైనాన్షియల్ జిల్లా, విప్రో జంక్షన్, క్యూ సిటీ రోడ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500032. 6) శ్రీమతి రామ దుర్గ భవాని భర్త శ్రీ రామ కిషన్ ప్రసాద్, 302, ఎ-బ్లాక్, 4వ అంతస్తు, మన ఎలైట్, పంచవటి లేఅవుట్, మణికొండ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500082. 7) శ్రీమతి రామ దుర్గ భవాని భర్త శ్రీ రామ కిషన్ ప్రసాద్, 302, ఇ.నెం. 11-24-24, బ్యాంక్ కాలనీ-II, దేశాయిపేట్, వరంగల్, తెలంగాణ రాష్ట్రం-506 006.
తేదీ నాటికి మొత్తం బకాయి: రూ. 7,37,24,252.39 (ఏడు కోట్ల ముప్పై ఏడు లక్షల ఇరవై నాలుగు వేల రెండు వందల యాభై రెండు రూపాయల ముప్పై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు 01.02.2025 నుండి వర్తించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు.

స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

లాట్ (1) సర్వే నెం.126/2/ఇఇ2, APISC, తీగాపూర్ గ్రామం, కొత్తూర్ మండలం, రంగారెడ్డి జిల్లా (గతంలో మహబూబ్‌నగర్ జిల్లా) తెలంగాణ రాష్ట్రం వద్ద గల ఎక.1.20 గుంటలు విస్తీర్ణం ఫ్యాక్టరీ భూమి మరియు భవనం/ఆవరణ యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: అమరకుంట జయమ్మకు చెందిన భూమి, దక్షిణం: స్ట్రూర్తీ వెంచర్, తూర్పు: ప్రభుత్వానికి చెందిన గుట్ట, పడమర: 33' రోడ్. **ఎస్ఆర్ఓ షాద్‌నగర్ (డాక్యుమెంట్ 4055/2015) (CERSAI: సెక్యూలిటీ ఇంటరెస్ట్ ఐడి-400012721231)**
రిజర్వు ధర: రూ.3,39,00,000/- బయానా: రూ.33,90,000/- బిడ్ గుణకాలు: రూ.10,000/-

లాట్ (2) ఘట్కేసర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రెవెన్యూ మండలం ఘట్కేసర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా) తెలంగాణ రాష్ట్రం వద్ద గల సర్వే నెం.లు 559, 563, 564, 565 మరియు 566లో 266 చ.గజాలు విస్తీర్ణం, ఖాళీ నివాస ప్లాట్ నెం.651 యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.656, దక్షిణం: ప్లాట్ నెం.645, తూర్పు: ప్లాట్ నెం.650, పడమర: 25' వెడల్పు రోడ్. **ఎస్ఆర్ఓ ఘట్కేసర్ (డాక్యుమెంట్ 4087/2012) (CERSAI: సెక్యూలిటీ ఇంటరెస్ట్ ఐడి-400012723473)**
రిజర్వు ధర: రూ. 52,67,000/- బయానా: రూ. 5,26,700/- బిడ్ గుణకాలు: రూ. 10,000/-

లాట్ (3) **(a)** బీట్‌బజార్, రామన్నపేట్, వరంగల్ టౌన్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, డి.నెం.15-11-203 (కొత్తది), 15/1001 (పాతది) కలిగిన, 345 చ.గజాలు/288.45 చ.మీటర్లు విస్తీర్ణపు నివాస ఇంటి ప్లాట్ యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ఎల్లయ్య భూమి, దక్షిణం: రామకిషన్ ప్రసాద్ భూమి, తూర్పు: వెంగయ్య మరియు ఇతరుల భూమి, పడమర: ఆర్ క్రిష్ణ కుమార్ భూమి. **ఎస్ఆర్ఓ వరంగల్ (డాక్యుమెంట్ 2449/1997) (CERSAI: సెక్యూలిటీ ఇంటరెస్ట్ ఐడి-400012722739)**
(b) బీట్‌బజార్, రామన్నపేట్, వరంగల్ టౌన్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్రం వద్ద గల, డి.నెం.15-11-203 (కొత్తది), 15/10019 (పాతది) కలిగిన, 140 చ.గజాలు/117.05 చ.మీటర్లు విస్తీర్ణపు నివాస ఇంటి ప్లా